# నోటిఫికేషన్స్

## ప్రభుత్వ ఉద్యోగాలు

### సైంటిఫిక్ అసిస్టెంట్-బి పోస్టులు

గాంధీనగర్లోని ఇన్స్టిట్యూట్ ఫర్ ప్లాస్మా రిసెర్చ్ (ఐపీఆర్)- 15 సైంటిఫిక్ అసిస్టెంట్-బి పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
**విభాగాలు:** సివిల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, కంప్యూటర్, ఇన్స్ట్రుమెంటేషన్.
**అర్హత:** కనీసం 60% మార్కులతో సంబంధిత విభాగంలో డిప్లొమా/ బీఎస్సీ.
**వయసు:** 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.
**ఎంపిక:** స్క్రీనింగ్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా.
**దరఖాస్తు రుసుము:** రూ.200. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు/ దివ్యాంగులు/ ఈడబ్ల్యూఎస్/ ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
**ఆన్లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 13/10/2023.
**వెబ్సైట్:** https://www.ipr.res.in/

## వాక్ ఇన్

### బెంగళూరులో జేఆర్ఎఫ్ ఖాళీలు

బెంగళూరులోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ- తాత్కాలిక ప్రాతిపదికన 8 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
● జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో: 04 ● ప్రాజెక్ట్ అసిస్టెంట్: 04
**అర్హత:** సంబంధిత విభాగంలో బీఎస్సీ, ఎంఎస్సీ.
**వయసు:** జేఆర్ఎఫ్ ఖాళీలకు 28 ఏళ్లు మించకూడదు. పీఏ పోస్టులకు గరిష్ఠ వయః పరిమితి లేదు. **ఇంటర్వ్యూ తేదీ:** 21.09.2023.
**స్థలం:** ఉడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, 18వ క్రాస్, మల్లేశ్వరం, బెంగళూరు.
**వెబ్సైట్:** https://www.icfre.org/recruitment

## ప్రవేశాలు

### దామోదరం సంజీవయ్య వర్సిటీలో ఎల్ఎల్డీ

విశాఖపట్నంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ మూడేళ్ల ఎల్ఎల్డీ ప్రోగ్రామ్ (పోస్ట్ డాక్టోరల్)లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
**అర్హత:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి లా విభాగంలో పీహెచ్డీ.
**ఎంపిక:** రిసెర్చ్ ప్రపోజల్, ప్రెజెంటేషన్ తదితరాల ఆధారంగా.
**దరఖాస్తు:** దరఖాస్తులను ఈ-మెయిల్ ద్వారా పంపాలి. ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'రిజిస్ట్రార్, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ, న్యాయప్రస్థ, సబ్బవరం, విశాఖపట్నం' చిరునామాకు పంపించాలి.
Email: admissionsphd.lld@dsnlu.ac.in
**దరఖాస్తుకు చివరి తేదీ:** 20.09.2023
**వెబ్సైట్:** https://dsnlu.ac.in

### ఓయూలో ఎంబీఏ ఈవెనింగ్ ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ 2023 విద్యా సంవత్సరానికి ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్) ఈవెనింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**అర్హత:** డిగ్రీతో పాటు ఎగ్జిక్యూటివ్ కేడర్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. టీఎస్ ఐసెట్-2023 అర్హత సాధించి ఉండాలి లేదా ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించే ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైవుండాలి.
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్ దరఖాస్తును 'డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్' చిరునామాకు పంపించాలి.
**దరఖాస్తుకు చివరి తేదీ:** 25-09-2023.
**ప్రవేశ పరీక్ష తేదీ:** 01-10-2023.
**వెబ్సైట్:** https://www.osmania.ac.in/

# ఇంజినీరింగ్ సర్వీస్‌లో విజయం మీదే!

**రైల్వే, టెలికాం, డిఫెన్స్ సర్వీస్ మొదలైన కేంద్రప్రభుత్వ విభాగాలూ, శాఖల్లో ఇంజినీరింగ్ అధికారులుగా విధులు నిర్వర్తించాలనేది మీ లక్ష్యమా? అయితే ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (ఈఎస్ఈ)లో ప్రతిభ చూపిస్తే మీ ఆకాంక్ష నెరవేరుతుంది. మనదేశంలోని ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రతిష్ఠాత్మకంగా భావించే పరీక్ష ఇది. దీని నోటిఫికేషన్ ఇటీవలే వెలువడింది. దీని ద్వారా కేంద్రప్రభుత్వ సర్వీసెస్‌లో 167 ఖాళీలు భర్తీచేయనున్నారు. ఈఎస్ఈలో విజయం సాధించాలంటే ఏ మెలకువలు పాటించాలో తెలుసుకుందాం!**

జాతీయ స్థాయిలో వివిధ శాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్ లాంటి గ్రూప్-ఎ ఉద్యోగాల భర్తీ కోసం సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ విభాగాల్లో ప్రతి సంవత్సరం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఈఎస్ఈను నిర్వహిస్తుంది. మూడంచెల పరీక్ష, తుది ఎంపిక తర్వాత సెంట్రల్ ఇంజినీరింగ్ సర్వీసెస్, మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్, సెంట్రల్ వాటర్ ఇంజినీరింగ్, సెంట్రల్ పవర్, నేవల్, బోర్డర్ రోడ్ ఇంజినీరింగ్ సర్వీసెస్, ఇండియన్ స్కిల్ డెవలప్‌మెంట్ సర్వీసెస్, ఇండియన్ డిఫెన్స్ సర్వీసెస్, ఇండియన్ టెలికమ్యూనికేషన్ సర్వీసెస్, జూనియర్ టెలికాం ఆఫీసర్, ఇండియన్ రేడియో రెగ్యులేటర్ సర్వీసెస్ వంటి వివిధ విభాగాల్లో నియామకాలు జరుగుతాయి.

ఇందులో ఉద్యోగం పొందినవారికి సమాజంలో గౌరవం, ఉద్యోగ భద్రత, రెగ్యులర్ ప్రమోషన్‌లతో అత్యున్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుంది. ఉద్యోగ సంతృప్తి లభిస్తుంది. ఇంజినీరింగ్ సర్వీస్ సాధిస్తే 7వ పే కమిషన్‌తో మొదటి నెల జీతమే సుమారు రూ. లక్ష వరకూ ఉంటుంది.

### ఎవరు అర్హులు?

**విద్యార్హతలు:** ఇంజినీరింగ్‌లో ఏదైనా డిగ్రీ/ సమాన అర్హత, ఎంఎస్సీ/తత్సమానం. ప్రతిపాదించిన మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ సబ్జెక్టుల్లో ఏదో ఒక దాన్ని ఎంచుకోవాలి.
**వయసు:** పరీక్ష రాసే సంవత్సరపు జనవరి 1వ తేదీకి 21 నుంచి 30 సంవత్సరాలు. కొన్ని కేటగిరీల అభ్యర్థులకు గరిష్ఠ వయసులో సడలింపు ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ: సెప్టెంబరు 26, 2023.
వెబ్‌సైట్: www.upsconline.nic.in
**ప్రిలిమినరీ/స్టేజ్ -1 పరీక్ష తేదీ:** 18.2.2024.
**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: ప్రిలిమ్స్:** 1. హైదరాబాద్ 2. విశాఖపట్నం 3. తిరుపతి.
**మెయిన్స్:** 1. హైదరాబాద్ 2. విశాఖపట్నం

### ఈఎస్ఈ 2024 పరీక్ష విధానం

#### స్టేజ్-I (ప్రిలిమినరీ)

ఆబ్జెక్టివ్ పద్ధతి. నెగెటివ్ మార్కులుంటాయి. కాలిక్యులేటర్‌ను అనుమతించరు.

| ప్రశ్నపత్రం | సబ్జెక్టు | మార్కులు/ సమయం |
|---|---|---|
| పేపర్-1 | జనరల్ స్టడీస్ అండ్ ఇంజినీరింగ్ ఆప్టిట్యూడ్ | 200 మార్కులు/ 2 గంటలు |
| పేపర్-2 | సంబంధిత ఇంజినీరింగ్ (సివిల్/మెకానికల్/ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్) | 300 మార్కులు/ 3 గంటలు |
| | మొత్తం మార్కులు | 500 |

- ఓఎంఆర్ షీట్‌లో సమాధానాలు మార్క్ చేయడానికి బ్లాక్ బాల్ పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
- ప్రతి తప్పు సమాధానానికీ ఒక మార్కుకు 1/3 (0.33) తగ్గిస్తారు. ప్రతి ప్రశ్నకూ రెండు మార్కులు కేటాయించినందువల్ల ఒక సమాధానం తప్పుగా రాస్తే 0.66 రుణాత్మక మార్కులు ఉంటాయి.
- ఇది క్వాలిఫైయింగ్ స్టేజ్ కాదు. ఇందులో సాధించిన మార్కులను అంతిమ సెలెక్షన్‌లో కూడా పరిగణనలోకి తీసుకుంటారు.

#### స్టేజ్-2 (మెయిన్స్) కన్వెన్షనల్

**ప్రిలిమినరీ పరీక్ష ద్వారా 1:6 లేదా 1:7 నిష్పత్తిలో మెయిన్స్‌కు అర్హులను నిర్ణయిస్తారు. ఈ సంవత్సరం ప్రకటించినవి 167 ఖాళీలు కాబట్టి 1002 నుంచి 1169 మంది మాత్రమే మెయిన్స్ పరీక్షకు అర్హులవుతారు.**

| ప్రశ్నపత్రం | సబ్జెక్టు | మార్కులు/ సమయం |
|---|---|---|
| పేపర్-1 | సంబంధిత ఇంజినీరింగ్ (సివిల్/ మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్) | 300 మార్కులు/ 2 గంటలు |
| పేపర్-2 | సంబంధిత ఇంజినీరింగ్ (సివిల్/ మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్) | 300 మార్కులు/ 3 గంటలు |
| | మొత్తం మార్కులు | 600 |

స్టేజ్-1 + స్టేజ్-2 = 1100 మార్కులు

#### స్టేజ్-3: మౌఖిక పరీక్ష/ పర్సనాలిటీ టెస్ట్ (200 మార్కులు)

- రెండు స్టేజిలలో సాధించిన మార్కుల ఆధారంగా (1100 మార్కులకు) అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో స్టేజ్-3 (పర్సనల్ ఇంటర్వ్యూ) పరీక్షకు అనుమతిస్తారు. ఈ సంవత్సరం ఖాళీల సంఖ్య 167 కాబట్టి 334 మందిని మౌఖిక పరీక్షకు అనుమతిస్తారు.
- **తుది ఎంపిక జాబితా:** మూడు స్టేజ్‌లలో కలిపి 1300 మార్కులకుగాను వచ్చిన మార్కుల ఆధారంగా.. ఉన్న ఖాళీలకు అనుగుణంగా తుది జాబితా రూపొందిస్తారు.

### విజయ సాధనకు వ్యూహం

ఈఎస్ఈ సిలబస్‌ను వీలైనన్నిసార్లు పరిశీలించి అందులోని అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. సిలబస్‌లోని ఏయే అంశాల్లో బలంగా ఉన్నామో, ఏ అంశాల్లో బలహీనంగా ఉన్నామో తెలుసుకుని దానికి అనుగుణంగా ప్రిపరేషన్ ప్రణాళికను రూపొందించుకోవాలి.

- తగిన ప్రామాణిక పాఠ్య పుస్తకాలు / అధ్యయన సామగ్రి (స్టడీ మెటీరియల్) ఎంచుకోవడం చాలా ముఖ్యం.
- ఈఎస్ఈ ప్రశ్నపత్రాల విషయానికి వస్తే.. సిలబస్ పరిధి చాలా విశాలం. ప్రశ్నలు 20 నుంచి 25 శాతం సులభం, మధ్యస్థం. 20 నుంచి 25 శాతం కొంత కఠినంగా ఉంటాయి.
- సన్నద్ధత ప్రణాళికను ఈ ప్రశ్నలకు అనుగుణంగా రూపొందించుకోవాలి.
- గత కొద్ది సంవత్సరాల నుంచి ఆచరణాత్మకమైన (ప్రాక్టికల్) ప్రశ్నలు చేర్చడం వల్ల ప్రశ్నపత్రంలో కఠినత్వం పెరిగింది. ఈ పరీక్షకు పోటీ కూడా ఎక్కువే.
- అభ్యర్థులు నాలుగు సంవత్సరాల ఇంజినీరింగ్‌లో బేసిక్స్‌పై ఎంతో కొంత అవగాహన సాధించి ఉంటారు. ఈఎస్ఈ సిలబస్‌ను దృష్టిలో ఉంచుకుని అంశాలవారీగా బేసిక్స్‌పై పట్టు సాధించాలి.
- సాధారణంగా అభ్యర్థులు తమకు నచ్చిన అధ్యాయాలను చదవడానికి సుముఖంగా ఉంటారు. కానీ ఈ పరీక్షలో వెయిటేజ్‌ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధ్యాయాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం ముఖ్యం.
- క్లిష్టతరమైన, సాధారణ, అతిసాధారణమైన అంశాలకు సన్నద్ధతలో ప్రాధాన్యం ఇవ్వాలి.
- సబ్జెక్టుపరంగా తమ స్థాయిని బట్టి సొంతంగా ప్రిపేర్ కావాలా, కోచింగ్ తీసుకోవాలా అనేది ఎవరికి వారు నిర్ణయించుకోవాలి.
- ప్రిలిమ్స్, మెయిన్స్ రెండు పేపర్లలో కనీస క్వాలిఫైయింగ్ మార్కులను నిర్ణయించే విచక్షణాధికారం యూపీఎస్‌సీకి ఉంటుంది.
- కన్వెన్షనల్ ప్రశ్నలు ఎక్కువ నిడివితో ఉంటాయి. కాబట్టి చదవడంతోపాటు రాయడం బాగా అలవాటు చేసుకోవాలి.
- క్వశ్చన్ కమ్ ఆన్సర్ బుక్‌లెట్ విధానం ప్రవేశపెట్టడం వల్ల సమాధానాలు రాయడానికి నిర్ణీత స్థలాన్ని కేటాయించారు. అందువల్ల వీలైనంత సూటిగా జవాబు రాయడం మంచిది.
- ప్రాథమిక అంశాల ప్రిపరేషన్ తర్వాత గత ఈఎస్ఈ, గేట్, సివిల్ సర్వీసెస్, ఇతర స్టేట్ సర్వీసెస్ ప్రశ్నపత్రాలను సాధన చేయాలి. దీనివల్ల ఏయే అంశాలపై ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో అవగతం అవుతుంది.
- పునశ్చరణ అనేది అత్యంత కీలకం. చదివిన ప్రతీ అంశాన్నీ తప్పనిసరిగా పునశ్చరణ చేయాలి.
- ఆన్‌లైన్‌లో నిర్వహించే మాక్‌టెస్టులు రాయడం, నమూనా ప్రశ్నపత్రాల సాధన అవసరం. దీనివల్ల సన్నద్ధత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.
- చాప్టర్‌వైజ్ టెస్ట్‌లు, మాక్ టెస్టులు రాసేటప్పుడు, నమూనా ప్రశ్నపత్రాలు సాధన చేసేటప్పుడు కొన్ని ప్రశ్నలకు తప్పుగా సమాధానం రాసే ప్రమాదం ఉంటుంది. అలాంటి ప్రతి ప్రశ్ననూ సవరించుకుని, వాటిపై ప్రత్యేక శ్రద్ధతో సాధన చేయాలి.
- ప్రిలిమ్స్‌లో ప్రశ్నలు ఎక్కువగా, సమయం తక్కువగా ఉంటుంది. అందువల్ల అందుబాటులో ఉన్న పరీక్ష సమయంలో ఎన్ని ప్రశ్నలకు సరైన సమాధానం గుర్తించామనేది ముఖ్యం.

– ప్రొ. వై.వి.గోపాలకృష్ణమూర్తి
సీఎండీ, ఏస్ ఇంజినీరింగ్ అకాడమీ

# ఆర్‌బీఐ పిలుస్తోంది..

**భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) 450 అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలచేసింది. డిగ్రీ అర్హతతో వీటికి పోటీ పడవచ్చు. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షల్లో చూపిన ప్రతిభతో నియామకాలు చేపడతారు. ఎంపికైనవారు మొదటి నెల నుంచే సుమారు రూ.48 వేల వేతనం అందుకోవచ్చు. అనుభవం, శాఖాపరమైన పరీక్షల ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు.**



వారానికి ఐదు పని దినాలు, తక్కువ పనివేళలు, ఒత్తిడి లేని విధులు ఆర్‌బీఐ ప్రత్యేకత. అసిస్టెంట్లుగా చేరినవారు బ్యాంకుల లావాదేవీలను పరిశీలిస్తారు. వీరు మూడేళ్ల ఉద్యోగ అనుభవం తర్వాత శాఖాపరమైన పరీక్షల ద్వారా గ్రేడ్ ఎ, అనంతరం గ్రేడ్ బి స్థాయిని అందుకోవచ్చు. అసిస్టెంట్ ఉద్యోగాలకు ముందుగా ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించినవారికి ప్రధాన పరీక్ష ఉంటుంది. ఈ దశను దాటిన వారు భాషా నైపుణ్య పరీక్షలో అర్హత సాధించడం తప్పనిసరి. ఈ మార్కులను తుది నియామకాల్లో పరిగణనలోకి తీసుకోరు. ప్రధాన పరీక్ష స్కోరుతో మెరిట్, రిజర్వేషన్లు అనుసరించి ఉద్యోగానికి ఎంపిక చేస్తారు. అసిస్టెంట్‌గా చేరిన వారికి రూ.20,700 మూలవేతనం చెల్లిస్తారు. విధుల్లో చేరినవారు మొదటి నెల నుంచే రూ.47,849 వేతనం పొందవచ్చు. దీనికి హెచ్ఆర్ఏ అదనంగా లభిస్తుంది. హైదరాబాద్ లాంటిచోట్ల విధులు నిర్వర్తించినవారికి ఆర్‌బీఐ వసతి గృహాల్లో అవకాశం లభించకపోతే ప్రారంభం నుంచే సుమారు రూ.పది వేల హెచ్ఆర్ఏ అందుతుంది.

### ప్రాథమిక పరీక్ష

దీన్ని వంద మార్కులకు నిర్వహిస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున వంద ప్రశ్నలు వస్తాయి. వీటిని 3 విభాగాల నుంచి అడుగుతారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ 30, న్యూమరికల్ ఎబిలిటీ 35, రీజనింగ్ ఎబిలిటీ 35 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి ఒక గంట. ఒక్కో విభాగానికి 20 నిమిషాల సమయాన్ని కేటాయించారు. ఇందులో అర్హత సాధించినవారి జాబితా నుంచి మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం ఒక్కో పోస్టుకు పది మందిని చొప్పున ప్రధాన పరీక్ష రాసే అవకాశం కల్పిస్తారు.

### ప్రధాన పరీక్ష

200 మార్కులకు ఈ పరీక్ష ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 200 ప్రశ్నలు వస్తాయి. ఒక్కో విభాగం నుంచి 40 చొప్పున.. రీజనింగ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ అవేర్‌నెస్, కంప్యూటర్ నాలెడ్జ్‌ల్లో ప్రశ్నలు అడుగుతారు. విభాగాలవారీ కేటాయించిన సమయాల్లో వీటిని పూర్తిచేయాలి. జనరల్ అవేర్‌నెస్ విభాగానికి 25 నిమిషాలు, కంప్యూటర్ నాలెడ్జ్‌కు 20 నిమిషాల వ్యవధి ఉంది. మిగిలిన ఒక్కో విభాగాన్నీ 30 నిమిషాల్లో పూర్తిచేయాలి. మొత్తం పరీక్ష వ్యవధి 135 నిమిషాలు. ఇందులో సాధించిన మార్కుల మెరిట్ ప్రకారం విభాగాల వారీ ఒక్కో పోస్టుకు ఇద్దరిని చొప్పున లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ పరీక్షకు ఎంపిక చేస్తారు.

ప్రాథమిక, ప్రధాన.. రెండు పరీక్షల్లోనూ రుణాత్మక మార్కులు ఉన్నాయి. ప్రతి తప్పు సమాధానానికీ పావు మార్కు తగ్గిస్తారు. ప్రశ్నలు ఆంగ్లం, హిందీ మాధ్యమాల్లో అడుగుతారు. రెండు పరీక్షల్లోనూ విభాగాలవారీ అర్హత మార్కులు పొందడం తప్పనిసరి.

### లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ

మెయిన్స్‌లో అర్హత సాధించినవారికి భాషా నైపుణ్య పరీక్ష (ఎల్‌పీటీ) నిర్వహిస్తారు. అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న కార్యాలయానికి కేటాయించిన భాషలో ఈ పరీక్ష రాయాలి. హైదరాబాద్‌లోని 14 ఖాళీలకు మాత్రమే తెలుగు భాష పరీక్ష రాసే అవకాశం ఉంది. ముంబయి కార్యాలయంలో 101 ఖాళీలు ఉన్నాయి. అయితే వీటికి పోటీ పడటానికి మారాఠీ లేదా కొంకణి భాషలో ఉత్తీర్ణత తప్పనిసరి. హిందీ భాష వచ్చినవారు చండీగఢ్ 21/ కాన్పూర్ అండ్ లఖ్‌నవూ 55/ నాగ్‌పూర్ 19/ న్యూఢిల్లీ 28 ఖాళీల్లో ఏదో ఒక ప్రాంతాన్ని ఎంపికచేసుకుని పోటీ పడవచ్చు. బెంగళూరులో 58 ఖాళీలకు కన్నడ వచ్చిన వారికి అవకాశం దక్కుతుంది.

### సన్నద్ధత

ఇప్పటి నుంచి ప్రిలిమినరీకి సరిగా 37 రోజుల వ్యవధే ఉంది. ఈ తక్కువ వ్యవధిని గరిష్ఠంగా సద్వినియోగం చేసుకున్నవారే విజయం సాధించగలరు. అయితే ఇప్పటికే బ్యాంకు పరీక్షలకు సిద్ధమవుతున్నవారు ఆర్‌బీఐ కోసం ప్రత్యేకంగా సన్నద్ధం కానవసరం లేదు. రెండు పరీక్షలూ ఒకే తరహాలో ఉండటమే దీనికి కారణం.

■ కొత్తగా సన్నద్ధమయ్యేవారు మొదటి 20 రోజులు ప్రాథమికాంశాలు చదివి, విభాగాల వారీ మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి. చివరి 15 రోజులు వీలైనన్ని మాక్ టెస్టులు రాయాలి.
■ ప్రతి విభాగాన్నీ నిర్ణీత సమయంలోనే పూర్తిచేయాలి. అలాగే అన్ని విభాగాల్లోనూ కనీస మార్కులు పొందడం తప్పనిసరి. కాబట్టి అన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి.
■ రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఉన్న వ్యవధిలో ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు గుర్తించడానికి వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయడమే మార్గం.
■ ఇంగ్లిష్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ ఈ మూడు అంశాలూ ప్రాథమిక, ప్రధాన పరీక్ష రెండింటిలోనూ ఉన్నాయి కాబట్టి ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటికీ ఒకే సన్నద్ధత సరిపోతుంది. జనరల్ అవేర్‌నెస్, కంప్యూటర్ నాలెడ్జ్ విభాగాలను ప్రాథమిక పరీక్ష అనంతరం చదువుకోవాలి.
■ న్యూమరికల్ ఎబిలిటీ ప్రశ్నలు సులువుగా ఉన్నప్పటికీ సమాధానం రాబట్టడానికి ఎక్కువ సమయం అవసరమవుతుంది. అందువల్ల తక్కువ వ్యవధిలో సమాధానం గుర్తించడానికి అవకాశం ఉన్న ప్రశ్నలపైనే ముందు దృష్టి పెట్టాలి. సమయం మిగిలితేనే మిగిలినవి ప్రయత్నించాలి.
■ కూడికలు, తీసివేతలు, భాగహారం, గుణింతాలపై పట్టు సాధించాలి. అంకెలు, సూక్ష్మీకరణలపై ప్రావీణ్యం పొందితే ఎక్కువ మార్కులు సొంతం చేసుకోవచ్చు.
■ రుణాత్మక మార్కులు ఉన్న కారణంగా తెలియని ప్రశ్నలను వదిలేయడమే మేలు చేస్తుంది.
■ పరీక్షకు పదిహేను రోజుల ముందు నుంచి కనీసం రోజుకొక మాక్ టెస్టు రాయాలి. సమయానికీ ప్రాధాన్యమివ్వాలి. ఫలితాలు విశ్లేషించుకుని, సన్నద్ధత మెరుగుపరచుకోవాలి. వెనుకబడిన విభాగాల్లో వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేస్తే, తప్పులు పునరావృతం కావు.

### ముఖ్య సమాచారం

**అర్హత:** 50 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు ఉత్తీర్ణులైతే చాలు.
**వయసు:** సెప్టెంబరు 1, 2023 నాటికి 20 - 28 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే సెప్టెంబరు 2, 1995 - సెప్టెంబరు 1, 2003 మధ్య జన్మించినవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.
**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** అక్టోబరు 4
**దరఖాస్తు రుసుం:** ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్‌కు రూ.50. మిగిలిన అందరికీ రూ.450. (జీఎస్టీ అదనం)
**ప్రిలిమినరీ పరీక్షలు:** అక్టోబరు 21, 23 తేదీల్లో నిర్వహిస్తారు.
**మెయిన్ పరీక్ష తేదీ:** డిసెంబరు 2
**ప్రాథమిక పరీక్ష కేంద్రాలు:** ఏపీలో విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, కాకినాడ, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, చీరాల, విజయనగరం. తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
**వెబ్‌సైట్:** https://www.rbi.org.in/

# హెల్త్‌వర్కర్ శిక్షణ తర్వాత...

**మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపీహెచ్‌డబ్ల్యూ) శిక్షణ పూర్తిచేసి ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేస్తున్నా. ఈ కోర్సుతో ఏ ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలు ఉంటాయి? – కరుణ**

■ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ శిక్షణ పూర్తిచేసినవారికి ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్‌గా ఉద్యోగావకాశాలుంటాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో, వైద్య, ఆరోగ్య రంగాల్లో పనిచేసే స్వచ్ఛంద సేవా సంస్థల్లో, కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజేషన్లలో, వృద్ధాశ్రమాల్లో కొలువుల్లో చేరొచ్చు. మీరు ఒకవేళ డిగ్రీ పూర్తి చేస్తే మాస్టర్స్ ఇన్ పబ్లిక్‌హెల్త్, ఎంబీఏ-హెల్త్‌కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్, మాస్టర్స్ ఇన్ ఆప్టోమెట్రీ లాంటి కోర్సులు చేసే అవకాశం ఉంది. ఆసక్తి ఉంటే మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, ఫిజియోథెరపీ, కార్డియాలజీ, రేడియాలజీ, హెల్త్ సైకాలజీ, ఆడియాలజీ, స్పోర్ట్స్ మెడిసిన్ లాంటి వాటిలో సర్టిఫికెట్/ డిప్లొమాలు చేయండి. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్
కెరియర్ కౌన్సెలర్

# తాజా ఇంటర్న్‌షిప్‌లు

### హైదరాబాద్‌లో

**స్టూడెంట్ కోఆర్డినేషన్**
సంస్థ: అడాప్ట్ మోటర్స్
స్టైపెండ్: నెలకు రూ.13,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 20
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సేల్స్ నైపుణ్యాలు
internshala.com/i/c92d6b

**స్పోర్ట్స్ ఆపరేషన్**
సంస్థ: స్పోర్ట్స్ ఫర్ ఆల్
స్టైపెండ్: నెలకు రూ.5,000-6,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 18
అర్హతలు: ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
internshala.com/i/82703a

**మోషన్ గ్రాఫిక్స్**
సంస్థ: రిజల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 21
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఆడియో, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/e321dd

**గ్రాఫిక్ డిజైన్**
సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 21
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
internshala.com/i/8e60eb

**కంటెంట్ అండ్ మార్కెటింగ్**
సంస్థ: ఈయురేడికల్ ఇండియా
స్టైపెండ్: నెలకు రూ.10,5000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 20
అర్హతలు: కంటెంట్ రైటింగ్, ప్రూఫ్ రీడింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/f14390

**మార్కెటింగ్**
సంస్థ: సింప్లిఫై సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 19
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యం
internshala.com/i/85d0d1

**ఆపరేషన్స్**
సంస్థ: ఎక్‌స్ట్రాలివింగ్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 15
అర్హతలు: మ్యాన్‌పవర్ ప్లానింగ్ నైపుణ్యం
internshala.com/i/44e390

### విశాఖపట్నంలో

**బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)**
సంస్థ: క్యూ పాత్ ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 21
అర్హతలు: బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్) నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/e72109

**డిజిటల్ మార్కెటింగ్**
సంస్థ: డిజిటల్ వర్డ్ ఆఫ్ మౌత్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 16
అర్హతలు: క్రియేటివ్ రైటిం